## మున్నూరు కాపు లకునిత్యావసర వస్తువులను పంపిణీ చేసిన ఆర్జేసి కృష్ణ




# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

శుక్రవారం 04 అక్టోబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# ప్రజా ప్రభుత్వ సంకల్పంతోనే నిరుద్యోగుల కల సాకారం

- దశాబ్ద కాలంగా నిరుద్యోగుల నిరీక్షణకు తెర.....
- ఎస్.టి.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ సైదులు
- పకడ్బందీగా డీఎస్సీ నిర్వహణ.... అభినందనల వెల్లువ



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**
భావితరాలకు పునాదులు వేసే విద్యావ్యవస్థకు పెద్దపీట వేస్తూ, వేలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపిన తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి అభినందనల వెల్లువ..

డీఎస్సీ 2024లో అర్హత సాధించిన అభ్యర్థులకు అక్టోబర్ 1వ తేదీ నుండి ధ్రువ పత్రాల పరిశీలన ప్రారంభమైన సంగతి విదితమే. గురువారం జిల్లా కేంద్రంలోని స్థానిక రోటరీ నగర్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి ఎస్.టి.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు టీ జీ ఈ జె ఏ సి వైస్ చైర్మన్ దేవరకొండ సైదులు సందర్శించి జిల్లా ఎస్.టీ.ఎఫ్ సంఘ పక్షాన డీఎస్సీ 2024 లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అభ్యర్థులను జిల్లా విద్యాశాఖ అధికారి మిగతా 2లో..

## ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ పైలట్ ప్రాజెక్టును పరిశీలించిన కలెక్టర్



**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్** :జిల్లాలో గురువారం నుండి పైలట్ సర్వే క్రింద చేపడుతున్న తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే ను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం కలెక్టర్, రఘునాధపాలెం మండలం రాములు తాండ గ్రామ పంచాయతీ లో చేపడుతున్న సర్వే ను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. సర్వే లో భాగంగా కుటుంబం నుండి సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫోటోను కలెక్టర్ స్వయంగా మొబైల్ చేతపట్టి తీశారు. ఈ సందర్భంగా మిగతా 2లో..

## రెండు రోజుల్లో డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికేట్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్



## ఘనంగా తెలంగాణ భవన్ నందు అటుకుల బతుకమ్మ సంబరాలు





# ప్రజా ప్రభుత్వ సంకల్పంతోనే నిరుద్యోగుల కల సాకారం

(మొదటిపేజీ తరువాయి..)

సోమశేఖర శర్మ సమక్షంలో సన్మానించి కొత్త కొలువుల్లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దేవరకొండ సైదులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నిరుద్యోగుల కల సాకారం అయిందనీ, ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం కోసం, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటూ దశాబ్ద కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఎన్నో సమస్యలను పరిష్కరిస్తూ విద్యా వ్యవస్థను ప్రతిష్టాత్మకంగా బలోపేతం చేయడం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎస్.టీ.ఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాదగిరి, మన్సూర్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు రవికుమార్, ఖమ్మం జిల్లా బాధ్యులు పాశం శ్రీనివాసరావు, కరీముల్లా, సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ పైలట్ ప్రాజెక్టును పరిశీలించిన కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి..)

కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని కుటుంబాలకు ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకి పైలట్ సర్వే క్రింద నియోజకవర్గంలో 2 ప్రాంతాలు, ఒకటి పట్టణ, రెండోది గ్రామీణ ప్రాంతంలో ఎంచుకొని చేపడుతున్నట్లు తెలిపారు. కుటుంబంలో పెద్ద మహిళను కుటుంబ పెద్దగా చూపెట్టాలని ఆయన తెలిపారు. ప్రతి కుటుంబానికి ఒక ఐడి, కుటుంబంలో ఉన్న ప్రతి సభ్యునికి ఒక్కో ఐడి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. వివరాల సేకరణలో ఆధార్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఒక రాష్ట్రం, ఒక కార్డ్ క్రింద రాష్ట్రంలో కుటుంబ గుర్తింపు కార్డుగా ఉంటుందని ఆయన తెలిపారు. అధికారులకు వివరాలు అందించి, సర్వేకు సహకరించాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా రఘునాథపాలెం మండల ఎంపిడిఓ అశోక్ కుమార్, తహసీల్దార్ లూథర్ విల్సన్, అధికారులు తదితరులు ఉన్నారు.

## పోడు భూములు సాగు చేస్తున్న పట్టాదారులకు బ్యాంకు రుణాలు ఇవ్వాలి

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** నాగర్ కర్నూలు జిల్లాలో పోడు భూములు సాగు చేస్తున్న (గిరిజన) పట్టాదారులకు బ్యాంకు రుణాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధర్మనాయక్. రాష్ట్ర నాయకులు యల్. దేశ్య నాయక్. జిల్లా అధ్యక్షులు ఎస్.అశోక్ నాయక్. మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో 1950 మంది గిరిజన రైతులకు పోడు భూముల పట్టాలు ఇవ్వడం జరిగింది. వారు అనేక సంవత్సరాల నుంచి భూములు సాగు చేస్తున్నటువంటి వారికి పోడు భూముల పట్టాల ద్వారా బ్యాంకు రుణాలు ఇవ్వాలని వారు జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రంలో కోరారు. 2006 అటవి హక్కుల చట్టం ప్రకారం గిరిజన రైతులకు పట్టాలు ఇవ్వడం జరిగింది. పోడు భూముల పట్టాల మీద గిరిజన రైతులకు బ్యాంకు రుణాలు, విత్తనాలు, ఎరువు పురుగుల మందులు సబ్సిడీ మీద ఇవ్వాలని చట్టం చెబుతున్నది. కొన్ని ప్రాంతాల్లో అమలు చేస్తున్న నాగర్



కర్నూల్ జిల్లాలో అమలు కావడం లేదు. కనుక స్పందించి పోడు భూములు సాగు చేస్తున్న గిరిజనులకు గతంలో రైతుబంధు కూడా అందింది. ఈ తరహాలోనే బ్యాంకు కురుణాలు ఇచ్చి వారికి ఆదుకోవాలని కలెక్టర్ కి విన్నవించుకున్నారు బ్యాంకు రుణాలు అందకపోతే రాబోయే కాలంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు ప్రకటనలో కోరారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ త్వరలో అధికారులను పిలిచి అందరికీ రుణాలు అందే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.

## రేపే నెల నెలా మెడికల్ క్యాంపు...

- ప్రముఖ ఇండస్ హాస్పిటల్స్ సౌజన్యంతో మరిన్ని ఉచిత వైద్య సేవలు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** బీవీకే, సీపీఎం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 5న మొదటి శనివారం మంచికంటి హాల్ లో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు , ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సీపీఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్, వై శ్రీనివాసరావు ఒక ప్రకటనలో కోరారు. గత ఏడు సంవత్సరాలుగా ప్రతి నెలా ఫస్ట్ శనివారం మెడికల్ క్యాంపు జరుగుతుంది అని తెలిపారు. ప్రముఖ హాస్పిటల్ ఇండస్ హాస్పిటల్స్ సౌజన్యంతో ఈ నెల మెడికల్ క్యాంపులో ఉచితంగా వేల రూపాయలు విలువ చేసే డయాబెటిక్ కంటి నరం పరీక్షలు, మరియు కిడ్నీ సిరమ్ క్రియాటినైన్ పరీక్షలు కూడా చేస్తున్నట్లు తెలిపారు. బిపి, షుగర్ , తదితర అనారోగ్య సమస్యలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ జరుగుతుంది అని తెలిపారు.నగరంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ సి భారవి, డాక్టర్ కొల్లి అనుదీప్, డాక్టర్ జెట్ల రంగారావు, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు, డాక్టర్ అల్లంపాటి రమేష్ రెడ్డి , డాక్టర్ జొన్నలగడ్డ వరుణ్ , డాక్టర్ డి దినేష్ కుమార్ రెడ్డి, డాక్టర్ గుర్రం వినీల్ పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహిస్తారు అని తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటలకు వరుకు మెడికల్ క్యాంపు జరుగుతుంది అని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘనంగా తెలంగాణ భవన్ నందు అటుకుల బతుకమ్మ సంబరాలు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ నందు ఈ రోజు అటుకుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.. ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ %ఽ% జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ గారి అధ్యక్షతన ఏర్పాటు చేయబడ్డ బతుకమ్మ సంబరాలు ఎంతో వైభవంగా జరిగింది. దీనిలో భాగంగా మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు గుండాల కృష్ణ, బిచ్చాల తిరుమల రావు, ఉద్యమకారులు డోకుపర్తి సుబ్బారావు, పగడాల నరేందర్ టౌన్ నాయకులు సాయి ప్రసన్న, నిరోషా, కొల్లు పద్మ, భారతీ, మాటేటి కిరణ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు లకునిత్యావసర వస్తువులను పంపిణీ చేసిన ఆర్జేసి కృష్ణ





ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ : ఇటీవల సంభవించిన వరదల కారణం గా సర్వస్వం కోల్పోయిన మున్నూరు కాపు కులస్తుల కు తన ఆధ్వర్యం లో అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ సమకూర్చిన నిత్యావసర వస్తువులను మున్నూరు కాపు సంఘం ప్రముఖులు గుండాల కృష్ణ గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపు కులస్తులు సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. మున్నూరు కాపు కులస్తులు బీసీ కులాల వారిని కూడా కలుపుకొని కులస్తుల అభివృద్ధి కి పాటుపడాలని అన్నారు.సమస్యలతో వచ్చే కులస్తుల కు అండగా నిలవాలని సూచించారు.ప్రతీ ఒక్కరూ చైతన్యం పెంపొందించుకుని సామాజికంగా,రాజకీయంగా,ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని అన్నారు.అదేవిధంగా ఎదురయ్యే అసమానతలను ఎదురించి ముందడుగు వేయాలని అన్నారు.కులబాంధవులకు తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్ల వేళలా సిద్ధంగా ఉంటానని చెప్పారు. కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ మెంతుల శ్రీశైలం, కార్పొరేటర్లు తోట గోవిందమ్మరామారావు, మాటేటి అరుణనాగేశ్వర రావు,బి ఆర్ ఎస్ నాయకులు కనకం భద్రయ్య, కనకం జనార్ధన్, బి ఆర్ ఎస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మాటే టి కిరణ్,యర్రా అప్పారావు,బిజెపి నాయకులు జంగిలి రమణ తదితరులు పాల్గొన్నారు.

## గాలి దుమారం వానకి నేల పాలైన మహావృక్షం

- దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించిన వద్దెబోయిన



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్: బుధవారం వచ్చిన గాలి వానకి ఖమ్మం నగరంలో 25 డివిజన్లో పురాతనమైన రిక్క బజార్ ఐకాన్ గా పేరుందిన 120 సంవత్సరాల పైన చరిత్ర గల మర్రిచెట్టు మహావృక్షం నేలపాలై ఇండ్లు దెబ్బతిన్నందున ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాష్ట్ర ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు వద్దే బోయిన నరసింహారావు 25వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ మర్రి బావి దగ్గర గల మర్రి చెట్టును, దెబ్బతిన్న ఇండ్లను చూసి పరిశీలించారని తెలియజేస్తున్నాము. ఈ సందర్భంగా వద్దేబోయిన మాట్లాడుతూ పురాతనమైన ఖమ్మం రిక్కా బజార్ ఐకాన్గా గుర్తింపు పొందినటువంటి మర్రి చెట్టు మర్రి బావి దగ్గర మర్రిచెట్టు నేలపాలై ఇండ్లు దెబ్బతిన్నందున 25వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అక్కడికి చేరుకొని మర్రి చెట్టును ఇళ్లను పరిశీలించి బాధితులను ఓదార్చి అధికారులకు తెలియజేయడం జరిగింది. అటువంటి ఇండ్లను అధికారులు పరిశీలించి బాధితులకు నష్టపరిహారం అందించాలని వద్దెబోయిన కోరినారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు దాసరి పూర్ణ, నాగశెట్టి రాధాకృష్ణ, నగర కాంగ్రెస్ నాయకులు బండారు శ్రీను, అనిశెట్టి గిరి, డివిజన్ మైనార్టీ నాయకులు ఎస్.కె ఖాజా, కందికొండ శ్రీను రాకుండే కృష్ణ, నగర ఎస్సీ సెల్ నాయకులు ఎం నాగభూషణం, పంది నరేష్, బొడ్డు మధు, గట్టుకొండ గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బత్తినేనిని పరామర్శించిన కోయ...



ఖమ్మం రూరల్, కెరటం న్యూస్: మండలంలోని తల్లంపాడు గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు డాక్టర్ బత్తినేని వెంకటేశ్వరరావును తెలంగాణ పబ్లికేషన్స్ అధినేత కోయ చంద్రమోహన్ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా బత్తినేని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.తెలంగాణ పబ్లికేషన్స్ ప్రచురించిన భారతదేశపు ఆంటోనియా గ్రాంసీ ఏచూరి అనే పుస్తకాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు యామిని ఉపేందర్,బత్తినేని రంగారావు,వట్టికోట నరేష్,ఇరుకులపాటి నాగేశ్వరరావు,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ హేమ్లాకి ఘనమైన నివాళులు



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి: కామ్రేడ్ హేమ్లా కి ఘనమైన నివాళు లర్పించిన సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు. ఈరోజు ఉదయం అకస్మాత్తుగా గుండెపోటుకు గురై మరణించిన మిర్చి కోల్డ్ హమాలి యూనియన్ నాయకులు వారి భౌతిక కాయాన్ని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సందర్శించి వారి భౌతికాయాపై సిపిఎం పార్టీ జెండా కప్పి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ గారు హెమ్లా గారు మిర్చి కోల్డ్ హమాలి యూనియన్ నాయకుడిగా పనిచేసే సిపిఎం పార్టీ అభివృద్ధికి వ్యవసాయ మార్కెట్లో పనిచేశారు అలాగే వారున్న ప్రాంతం ప్రస్తుతం ఉన్న 30 డివిజన్ సుందరయ్య నగర్ లో పార్టీ అభివృద్ధికి కృషి చేయడం జరిగింది. అంతేకాకుండా హెమ్లా గారు ఇప్పుడు ఉన్న సిపిఎం ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావుకి సొంత బావగారు కూడా అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నివాళులర్పించిన వారిలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్, సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు, సిపిఎం సీనియర్ నాయకులు బండారు యాకయ్య, సిపిఎం 3 టౌన్ కార్యదర్శివర్గ సభ్యులు నాయకులు వజేనేపల్లి శ్రీనివాసరావు, షేక్ హిమామ్, షేక్ బాబు, షేక్ సైదులు, మీనాల మల్లికార్జునరావు, ఆవుల శ్రీనివాసరావు,రంగు హనుమంత చారి, బెజవాడ చంద్రశేఖర్, మద్ది శ్రీను, 29 డివిజన్ టిఆర్ఎస్ నాయకులు, పత్తిపాక రమేష్, ఎర్ర అప్పారావు, 34 డివిజన్ టిఆర్ఎస్ నాయకులు రుద్ర గాని ఉపేందర్, ముక్కాల రాజేష్, కాంగ్రెస్ నాయకులు బొమ్మ ఉదయ్, అరవపల్లి శివకుమార్, మంగ, మహిళా సంఘం నాయకురాలు రంగు పుష్పావతి, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కలెక్టరేట్‌లో బతుకమ్మ వేడుకలు





**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్:** బతుకమ్మ సంబరాల్లో భాగంగా గురువారం రెండోరోజు కలెక్టరేట్ లో నిర్వహించిన అటుకుల బతుకమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ పాల్గొని ఉద్యోగులు, జిల్లా అధికారులతో కలిసి బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీ తదితర సంక్షేమ శాఖల ద్వారా చేపట్టిన అటుకుల బతుకమ్మ వేడుకల్లో భాగంగా బతుకమ్మ లు పేర్చి ఆడుతూ, పాడుతూ తెలంగాణ సంస్కృతి చాటి చెప్పే విధంగా వైభవంగా వేడుకలు జరిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మన సంస్కృతి ప్రతిబింబించేలా ఘనంగా వేడుకలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పెద్ద ఎత్తున ఉద్యోగులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజుల్లో డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికేట్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్



**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్ :** డీఎస్సీ పరీక్షల్లో ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ రెండు రోజులలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక రోటరీ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేపడుతున్న డీఎస్సీ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో డీఎస్సీ అభ్యర్థుల వెరిఫికేషన్ కోసం 14 బృందాలను ఏర్పాటు చేశామని, ఇందులో ఎస్.జి.టి. పోస్టుల అభ్యర్థుల కోసం 8 బృందాలు, ఎస్.ఏ. పోస్టుల అభ్యర్థుల కోసం 6 బృందాలు ఏర్పాటు ఆయన చేసినట్లు తెలిపారు. డీఎస్సీ పోస్టుల భర్తీకి ప్రభుత్వం 1:3 రేషియోలో అభ్యర్థులను ఎంపిక చేసిందని, ఖమ్మం జిల్లా పరిధిలో ఎస్.జి.టి. 508, స్కూల్ అసిస్టెంట్లు 855, ఎల్.పి. 49, పీఈటీ లు 30 మంది మొత్తం 1442 మంది అభ్యర్థులు ఎంపిక అయ్యారని, వీరి సర్టిఫికెట్లను అవసరమైతే అదనపు బృందాలను ఏర్పాటు చేసి 2 రోజులలో వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, మండల విద్యాధికారి శ్రీనివాసరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మారాయి గూడెంలో దుర్గాదేవి రాతి విగ్రహ ప్రతిష్టాపన



**కెరటం న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 3 దుమ్ముగూడెం:** దుమ్ముగూడెం మండలం మారాయిగూడెం గ్రామంలో నవరాత్రులు సందర్భంగా దుర్గాదేవి రాతి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రతిష్ట కార్యక్రమాన్ని వేద పండితులు రాఘవ శర్మ నూతన శర్మ హెూమాదీ క్రతువులు కలశ పూజలు దేవత మండపారాధన భద్ర మండలి జలాధివాసం పాలాదివాసం చేశారు గ్రామ ఊరేగింపు అనంతరం 5 తేదీ శనివారం స్వాతి నక్షత్రంలో అమ్మవారి యంత్ర విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు. ఈరోజు దుర్గాదేవి బాలత్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా అనేకమంది భక్తులు ఈ సందర్భంగా భవాని మాల ధరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ తోడం తిరుపతిరావు కమిటీ సభ్యులు. వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు

## ఉచిత రక్త పరీక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి:డాక్టర్ పుల్లారెడ్డి

**కెరటం న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 3 దుమ్ముగూడెం:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ కార్యక్రమం ద్వారా అన్ని రకాల రక్త పరీక్షలు దుమ్ముగూడెం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్ర మాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ పుల్లారెడ్డి తెలిపారు ఈ ఉచిత రక్త పరీక్షలను అక్టోబర్ 4, 8, 11, 14, 15, 17, 19, 22, 24, 26&29. తేదీలలో నిర్వహించనున్నట్లు ఈ రక్త పరీక్షలకు హాజరయ్యే ప్రజలు తమ ఆధార్ కార్డు తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## వర్గ పోరాటాలే లక్ష్యంగా సిపిఎం శ్రేణులు పోరాటాలు చేయాలి...

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** వర్గ పోరాటాలే లక్ష్యంగా సిపియం పార్టీ శ్రేణులు క్షేత్ర స్థాయిలో పోరాటాలు చేయాలని సిపియం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు.మండలంలోని ముల్కనూరు గ్రామంలో పిట్టల ఉపేందర్ అధ్యక్షతన గురువారం జరిగిన సిపియం గ్రామ శాఖ మహాసభలో మాట్లాడారు.కేంద్రంలో నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చాక వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు నల్లా చట్టాలను తీసుకురావడం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో ఉన్న నిర్దిష్ట అంశాలను మారుస్తున్నారని వ్యవసాయ రంగాన్ని నీరు గార్చేందుకు పని చేస్తున్నారని చెప్పారు. ఈ సభలో నాయకులు భూక్యహరి,వంగూరి వెంకటేశ్వర్లు,అలవాల సత్యవతి,జక్కా సత్యం,ఎల్లయ్య,రమేష్, బుజ్జి,ప్రవీణ్ తదితరులు ఉన్నారు. సిపిఎం ముల్కనూరు శాఖ కార్యదర్శి గా జెన్నే రమేష్ సిపియం ముల్కనూరు గ్రామ శాఖ కార్యదర్శి గా జెన్నె రమేష్ (శ్రీనివాస్) సభ్యులు శాఖ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# తల్లి బిడ్డను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంచడమే ఐసిడిఎస్ లక్ష్యం

- విజయవంతమైన మాసోత్సవాలు
- పోషణ మాసోత్సవ ముగింపు సభలో సిడిపిఓ నవ్యశ్రీ

**కెరటం న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 3 దుమ్ముగూడెం:** తల్లి బిడ్డ గర్భిణీ స్త్రీలు బాలింతలను సంపూర్ణ ఆరోగ్యంగా ఉంచడమే ఐసిడిఎస్ లక్ష్యం అని దుమ్ముగూడెం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ నవ్య శ్రీ అన్నారు. గత నెల రోజులుగా దుమ్ముగూడెం మండలంలో నిర్వహించిన వాసన మాస ఉత్సవాల ముగింపు సభ నర్సాపురం రైతు వేదిక భవనంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ దుమ్ముగూడెం ప్రాజెక్టు పరిధిలో గల అంగన్వాడి సెక్టార్లలో గత



నెల రోజులుగా నిర్వహించిన పోషణ మాస ఉత్సవాలు గర్భిణీలు బాలింతలు మహిళల సహకారంతో విజయవంతంగా ముగిశాయని అన్నారు. గర్భిణీ స్త్రీలు పోషకాలను అందించే మునగాకు ఆకుకూరలు కూరగాయలు తీసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్య వంతులైన నవజాతి శిశువులకు జన్మనివ్వడం సాధ్యపడుతుందని అన్నారు మునగాకు కరివేపాకు ఉసిరి చింత వెలగా పనస చెట్లను పెంచుకోవాలని సూచించారు. ఎస్ ఏ ఎం, ఎంఏఎం, లోప పోషణ, పిల్లల పెరుగుదల పర్యవేక్షణ, మెడికల్ అసెస్మెంట్, ఎస్ ఎస్ ఎఫ్ పి కార్యక్రమం ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ



సందర్భంగా పలువురు గర్భిణీ స్త్రీలకు సీమంతాలు జరిపారు . పోషణ మాసోత్సవ ముగింపు కార్యక్రమం సందర్భంగా అంగన్వాడీ టీచర్లు బతుకమ్మల తో ఆడి పాడి సందడి చేశారు. ఈ సందర్భ ంగా ఏర్పాటుచేసిన బతుకమ్మలు, లోగో స్, వివిధ వివిధ రకాల ఆహార పదార్థాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ధనలక్ష్మి సౌమ్య సుశీల రాజేశ్వరి పోషణ అభియాన్ బిసి మౌనిక ఆరోగ్య శాఖ నుండి సూపర్వైజర్ వెంకటేశ్వర్లు ఏఎన్ఎం ధనలక్ష్మి మలేరియా ఫీల్డ్ ఆఫీసర్ బాబురావు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య జీవిత చరిత్ర ఆధారంగా చలన చిత్ర నిర్మాణం..

**చలనచిత్ర దర్శకుడు సేనాపతి**

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు కోసం ప్రాణాలను త్యాగం చేసిన తెలంగాణ సాయుధ పోరాట తొలి అమర వీరుడు దొడ్డి కొమరయ్య పోరాట చరిత్రను సినిమాగా నిర్మిస్తున్నామని అన్నివర్గాల ప్రజలు సహకరించి ఈ సినిమా నిర్మాణంకు అందరు తోడ్పాలని దొడ్డి కొమరయ్య చిత్ర దర్శకుడు యం. సేనాపతి కోరారు గురువారం గార్ల మండల కేంద్రం లోని విశ్వ న్యాయవాద కార్యాల యంలో విశ్వ సమాజ వ్యవస్థాపకులు విశ్వ జంపాల అధ్యక్షతన దొడ్డి కొమరయ్య చిత్ర పరిచయ సభ నిర్వహించారు ఈ సభలో సేనాపతి మాట్లాడుతూ తన మరణంతో 3000 గ్రామాలను విముక్తి చేసిన వీరుడు, 10 లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంపకానికి కారణమైన యోధుడు, గ్రామాల్లో వెట్టిచాకిరిని నిర్మూలించిన



ధీరుడు, గ్రామాల్లో మతసామరస్యాన్ని నెలకొల్పిన మహావీరుడు దొడ్డి కొమురయ్య అని కీర్తించారు. ఇంత గొప్ప చరిత్ర కలిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జీవిత చరిత్రను తెరపైకి తీసుకవచ్చేందుకు, ఈ సినిమా విజయవంతం అవడం కోసం మీరందరూ అన్ని రకాలుగా సహకరించాలని ఆయన కోరారు. ఎన్ని అడ్డంకులు కష్టాలు, నష్టాలు వచ్చినా ఈ సినిమా నిర్మాణాన్ని పూర్తి చేయడానికి బహుజనులందరు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పరిచయ సభలో వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు పానుగంటి రాధకృష్ణ, ఏ టి ఎఫ్ రాష్ట్ర నాయకులు మొకాళ్ళ రామచంద్రు, బహుజన సాహిత్య వేదిక జిల్లా అధ్యక్షులు వజ్రం నాగేశ్వరరావు, యుటిఎఫ్ గార్ల మండల బాధ్యులు మాచర్ల సుందర్, కత్తి బాలరాజు, గాయకులు సంగు నాగరాజు, ఆర్టిస్టు ఎట్టి రాము, జూనియర్ ఆర్టిస్ట్ సి ఎచ్ రవీందర్, అంకేపాక కిరణ్, బాదం రాజేష్, ఇమ్మడి వెంకన్న, ఖమ్మం జిల్లా దొడ్డి కొమురయ్య నిర్మాణ కమిటీ చైర్మన్ అబ్దుల్ రహీం, బాబా మహబూబాబాద్ జిల్లా చైర్మన్ గుగులోతు సక్రు ఖమ్మం జిల్లా కో కన్వీనర జయ, ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యుడు సోమరాజు, బాలరాజు, రాము తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా సహాయ నిర్మాతగా వెనిగళ్ళవెంకటేశ్వరరావు పదివేల పెట్టుబడి తో సహాయ నిర్మాతగా చేరడం జరిగింది. దొడ్డి కొమరయ్య చిత్ర నిర్మాణ గార్ల మండల కమిటీ అధ్యక్షులుగా పానుగంటి రాధాకృష్ణ, కార్యదర్శిగా గిన్నారపు మురళీ తారక రామారావు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# తిర్లాపురంలో ఆలిండియా రాజీవ్ గాంధీ గ్వర్ బాయ్ మత్ర ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎం.పీ పోరిక బలరాం నాయక్...

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** మాజీ కేంద్ర మంత్రివర్యులు, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ కి గార్ల మండలం తిర్లాపురం గ్రామంలో ఆల్ ఇండియా రాజీవ్ గాంధీ గ్వర బాయ్ మత్రో వ్యవస్థాపక అధ్యక్షులు జద్దుల లచ్చిరాం నాయక్ దంపతులు ఘన సన్మానం చేశారు ఈ సన్మాన కార్యక్రమంలో గార్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ర్యాలీగా బయలుదేరి ఎంపీ పోరిక బలరాం నాయక్‌కి ఘన స్వాగతం పలికారు అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ గార్ల మండలంలో ఇంటర్సిటీ, శాతవాహన ఎక్స్ప్రెస్ నిలుపుదలకు



మరియు మహబూబాబాద్ జిల్లా మండల కేంద్రం నుంచి గార్లకు బస్సు సౌకర్యంకు సంబంధించిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ తో ఫోన్లో మాట్లాడి బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ కష్టపడి మండలంలో అన్ని సర్పంచులు ఎంపిటిసిలు గెలవడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు అతి త్వరలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరికి శ్రీకారం చుట్టనుదని ఇల్లు లేని పేదవారందరికీ ఇల్లులు ఏర్పాటు చేస్తామని తెలిపారు ఈ సన్మాన కార్యక్రమంలో గార్ల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావూరి వెంకట్రామయ్య సూరపురెడ్డి వెంకటరెడ్డి గుండా వెంకట్ రెడ్డి తాళ్లపల్లి కృష్ణ గౌడ్ శంషాద్ బేగం వెంకట్ లాల్ ఆళ్ల సాంబశివరావు కొనతం సత్యనారాయణ రెడ్డి జద్దుల పృథ్వీరాజ్ నాయక్ , బాదావత్ రవి బానోత్ హాతీరామ్ నాయక్ మాలోత్ బిచ్చ , మొహమ్మద్ హకీమ్ , యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు...

## పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ఐ.పి.ఎస్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ వారు మెగా జాబ్ మేళా అక్టోబర్ 8 వ తేదీన మంగళవారం రోజున మహబూబాబాద్ నందు దాదాపుగా 40 కి పైగా కంపెనీలు, 2000 పైచిలుకు ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోవాలని విద్యార్హతలు మరియు నైపుణ్యం ఆధారంగా మంచి పేరు గల కంపెనీలో ప్రతిభకు తగిన వేతనం లభిస్తుందని

విద్యార్హతలు: 10వ తరగతి, ఇంటర్ డిప్లొమా, ఐటిఐ, డిగ్రీ, ఎంబిఏ, ఎంసీఏ, బీటెక్ మరియు ఫార్మసీ విద్యార్హతలకు తగిన ఉద్యోగాలు కలవని ఏజెన్సీ యువత ఈ సదావకాశాన్ని వినియోగించుకుని ఉద్యోగస్తులుగా మారాలన్న కాంక్షతో మన జిల్లా ఎస్పీ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆసక్తిగల నిరుద్యోగ యువకులు గార్ల, బయ్యారం పోలీస్ స్టేషన్ ల నందు మీ పేర్లు ముందుగా, అనగ గురువారం నుండే నమోదుచేసుకోగలరని నమోదు చేసుకున్నవారికి ప్రయాణం సౌకర్యం కల్పిస్తామని గార్ల బయ్యారం సిఐ భూక్య రవికుమార్ గార్ల ఎస్ఐ ఎన్ జీనత్ కుమార్ తెలిపారు..

# కట్టెబోయిన వెంకటరత్నం మరణం సీపీఐ పార్టీకి తీరని లోటు...

- సీపీఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారధి..




**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** కట్టెబోయిన వెంకటరత్నం సంస్మరణ సభ గురువారం మద్దివంచ గ్రామంలో సీపీఐ శాఖ కార్యదర్శి ధూపాటి జనార్ధన్ అధ్యక్షతన నిర్వహించారు .ఈ సభలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారధి మాట్లాడుతూ వెంకటరత్నం మరణం పార్టీకి తీరని లోటని పార్టీ లో అందర్నీ మంచిగ ఉత్తేజ పరిచేవాడని మచ్చ లేని మంచి మనిషి మన వెంకటరత్నం అని అన్నారు. పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేశాడని అందరికీ ఆదర్శవంతునిగా నిలచాడని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్,ఖమ్మం డిసిసిబి మాజీ చైర్మెన్ కురాకుల నాగభూషణం,న్యాయవాది మేకల సుగునారవ్, బిఆర్ఎస్ నాయకులు పగడాల నాగరాజు, వేనిరెడ్డి నాగేశ్వరావు, బోడ మోహన్ కృష్ణ, బండి సత్యం, సీపీఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి, సిపిఎం నాయకులు ఇమ్మడి గోవిందు, నాదెండ్ల పద్మ, రాగం రమేష్, సిపిఐ ఎంఎల్ నాయకులు గౌని భద్రయ్య,కుటుంబ సభ్యులు తదితరుల పాల్గొన్నారు...